# NSS & NCC - DRUG ABUSE (2021 - 2022)



## మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారమే

### చార్మినార్ సర్కిల్ ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ సాదిక్

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

మత్తుకు బానిసైతే విద్యార్థుల భవిష్యత్తు చిత్తవుతుందని చార్మినార్ సర్కిల్ ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ సాదిక్ అలీ అన్నారు. 'మాదకద్రవ్యాల వినియోగం-యువత పై ప్రభావం' అనే అంశంపై ప్రభుత్వ సిటీ కాలేజ్ జాతీయ సేవావిభాగం ఆధ్వర్యంలో చార్మినార్ సర్కిల్ ఆబ్కారీ విభాగం (ప్రోహిబిషన్ ఎక్సయిజ్) వారి సౌజన్యంతో మాదక ద్రవ్యాలు, నార్కోటిక్స్ యువతపై వాటి ప్రభావంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ సాదిక్ అలీ మాట్లాడుతూ..ఉన్నత విద్యను అభ్యసించి, ఉత్తమ భవిష్యత్తును పొందవలసిన విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలు కావడంవల్ల ఎదురయ్యే దుష్ప్రభావాల గురించి వివరించారు. మత్తుకు బానిసైన విద్యార్థులవల్ల విద్యా సంస్థలకు, విద్యార్థుల కుటుంబాలకు, సమాజానికి నష్టం జరుగుతుందన్నారు. యస్ఐ రఘునాథ్‌గౌడ్ మత్తు పదార్థాల వినియోగం విషయంలో ప్రభుత్వం చేపడుతన్న అవగాహన కార్యక్రమా గురించి తెలియజేశారు.

ప్రిన్సిపాల్ డా.పి. బాలభాస్కర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగంతో సమాజంలో జరుగుతున్న అనర్థదాయక సంఘటనలను గమనిస్తున్న విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల ద్వారా మత్తుకు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు జయ కాగడా, డా.డి.నాగరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ విప్లవ్ దత్ శుక్ల, విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లు, గ్రీన్ కమిటీ వలంటీర్లు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసైతే భవిష్యత్ అంధకారం

### చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సాదిక్ అలీ

**దిశ, చార్మినార్ :** మత్తుకు బానిసైతే విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందని చార్మినార్ ఎక్సైజ్ శాఖా ఇన్‌స్పెక్టర్ సాదిక్ అలీ హెచ్చరించారు. ప్రభుత్వ సిటీ కళాశాల జాతీయ సేవావిభాగం ఆధ్వర్యంలో శనివారం చార్మినార్ సర్కిల్ అబ్కారీ విభాగం (ప్రోహిబిషన్ ఎక్సైజ్) శాఖ సౌజన్యంతో మాదకద్రవ్యాల వినియోగం-యువతపై ప్రభావం అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ భవిష్యత్తును పొందవలసిన విద్యార్థినీ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలు కావడం వలన ఎదురయ్యే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. ఎస్ఐ రఘునాథ్‌గౌడ్ బాలబాలికలకు మత్తుపదార్థాలు వినియోగంపై ప్రభుత్వం కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాల గురించి తెలియజేశారు. ప్రిన్సిపాల్ డా.పి. బాలభాస్కర్ డ్రగ్స్ వినియోగం వలన సమాజంలో జరుగుతున్న సంఘటనలను గమనిస్తున్న విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జయ కాగడా, డా.డి.నాగరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్స్ విప్లవ్ దత్‌శుక్ల తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌స్పెక్టర్ అలీ

దిశ Sun, 13 February 2022
https://epaper.dishadaily.com/c/66204717

## ప్రభుత్వ సిటీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన

**చార్మినార్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ప్రభుత్వ సిటీ కళాశాలలో శనివారం ప్రభుత్వ సిటీ కళాశాల జాతీయ సేవా విభాగం, చార్మినార్ సర్కిల్ ఆబ్కారీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, నార్కోటిక్స్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ సాధిక్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి ఆయన విద్యార్థులకు వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్, ఎస్ఐ రఘు నాథ్ గౌడ్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారులు జయ కాగడా, డాక్టర్.డి.నాగరాజ్, వైస్ ప్రిన్సిపాల్ విప్లవ్ దత్ శుక్లతో పాటు పలువురు పాల్గొన్నారు.



